# తెలంగాణ ప్రభుత్వము

## ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ, కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-I గారి కార్యాలయము, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా

నోటీసు నం. బి/466/2015

## అభ్యంతరాలపై విచారణ నోటీసు

**(సెక్షన్ 15(2) భూ సేకరణ నష్ట పరిహార, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము - 2013)**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా శ్రీ కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణానికి గాను సిద్దిపేట జిల్లా, తొగుట మండల పరిధిలోని వేములఘాట్ గ్రామములో భూమి విస్తీర్ణము ఎకరములు 1641.24 గుంటలు సేకరించుటకు గాను ప్రాథమిక నోటిఫికేషన్ 30.07.2017 నాడు ఈనాడు మరియు ఆంధ్రభూమి దినపత్రికలలో మరియు 24.11.2017న రూఢి ప్రకటన (డిక్లరేషన్) ఆంధ్రప్రభ మరియు నమస్తే తెలంగాణ దిన పత్రికలలో ప్రచురితమైనది. చట్టములోని సెక్షన్ 11(2) ప్రకారము గ్రామ సభ నిర్వహించవలెనని మరియు ప్రాజెక్ట్ యొక్క పూర్తి వివరములు తెలుపుటకుగాను గ్రామస్తులు కోరనైనది. ఇందులకు గాను W.P.No.33504/2017 నందు గౌరవ ఉన్నత న్యాయస్థానము ఆదేశముల మేరకు తేది.21.10.2017న ఉదయము 11.00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయము, వేములఘాట్‌లో గ్రామ సభ నిర్వహించనైనది.

చట్టములోని సెక్షన్ 11(1) ప్రకారము ప్రాథమిక నోటిఫికేషన్ పై సెక్షన్ 15(1) ప్రకారము ఇచ్చిన దరఖాస్తులు/అభ్యంతరములపై సెక్షన్ 15(2) క్రింద తేది:27.09.2017, 03.10.2017 రోజున ఉదయము 11.00 గంటలకు విచారణ జరుపుటకు అధీకృత అధికారి / ప్రత్యేక ఉప కలెక్టర్ / రెవెన్యూ డివిజనల్ అధికారి, సిద్దిపేట గారు విచారణకు హాజరగుటకు గాను నోటీసు జారీ చేయగా, కొందరు స్వీకరించడమైనది. ఇతరులు తిరస్కరించడము జరిగినది. ఇట్టి నోటీసులకు అనుగుణంగా భూమిపై ఆసక్తి కలవారు విచారణకు హాజరు కావడము జరిగినది. అయినప్పటికీ మరియొకసారి అవకాశము కల్పించి, అభ్యంతరాలపై విచారణ నోటీసు జారీ చేయుటకు నిర్ణయించి పట్టాదారులు / ఆసక్తిదారులకు నోటీసులు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపడమైనది.

పైన తెలియపరిచిన భూమి పై ఆసక్తి గల వారందరికీ మరియొక సారి తెలియజేయునది ఏమనగా, తేది: 23.01.2018 మరియు 24.01.2018 రోజున అధీకృత అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ భూ సేకరణ, కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1 గారి కార్యాలయము, సిద్దిపేట, జిల్లా సిద్దిపేట వారి ఎదుట ఉదయము 10.30 గంటలకు స్వయంగా కాని లేదా అధికారం ఇవ్వబడిన ఏజెంట్ ద్వారా గాని హాజరై సదరు భూమిపై మీకు గల హక్కులను భూమికి సంబంధించిన ఇతరత్రా విషయములపై మరియు అర్జీలు/అభ్యంతరములు తెలియజేస్తూ సంబంధిత రికార్డులు / డాక్యుమెంట్‌లతో సహా పైన పేర్కొన్న తేదీన విచారణకు హాజరగుటకు తెలియపరచనైనది.

**చట్టంలోని సెక్షన్ 92 ననుసరించి పైన తెలియపరచిన భూమిపై ఆసక్తి కలవారందరకు**

i) రిజిస్టర్ పోస్ట్ ( విత్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యు) ద్వారా వ్యక్తిగత నోటిసులు పంపడమైనది

ii) వేములఘాట్ గ్రామ పంచాయితీ నోటిసు బోర్డుపై నోటీసులజాబితా ఉంచనైనది

iii) తహాశీల్దార్, మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆధికారి మరియు ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ ప్రాజెక్టు యూనిట్-1 సిద్దిపేట కార్యాలయాల యందు జాబితా ఉంచనైనది

iv) రెండు జాతీయ ఆంగ్ల దినపత్రికలలో మరియు ఒక తెలుగు దిన పత్రికలలో ప్రచురించడమైంది

v) సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారి వెబ్‌సైట్‌నందు ఉంచడమైనది

సం/-
**అధీకృత అధికారి**
**ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ),**
**కాళేశ్వరము ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట.**

8x12cm